క్లుప్తంగా

నేడు పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పర్యటన

కొయ్యలగూడెం : పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు కొయ్యలగూడెంలో మంగళవారం పర్యటించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు తెలిపారు. ఉదయం 9 గంటలకు జలజీవన్ మిషన్ ద్వారా సుమారు కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించబోయే రెండు తాగునీటి వాటర్ ట్యాంకులు, జెడ్పీటీసీ నిధులతో ఏర్పాటు చేసే తాగునీటి బోరు నిర్మాణానికి శంకుస్థాపన పూజలు నిర్వహిస్తారన్నారు. అనంతరం పరింపూడి పంచాయతీ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం నుంచి వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన హాజరవుతారని అన్నారు. పార్టీ ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు హాజరు కావాల్సిందిగా కోరారు.

రెస్టారెంట్‌లపై విజిలెన్స్ దాడులు


జంగారెడ్డిగూడెంలో విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న గ్యాస్ సిలిండర్‌లు

జంగారెడ్డిగూడెం : పట్టణంలోని రెస్టారెంట్‌లపై సోమవారం విజిలెన్స్, రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించారు. విజిలెన్స్ ఎస్పీ కరణం కుమార్ ఆదేశాల మేరకు రెస్టారెంట్‌లలో దాడులు చేసి గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్‌లను స్వాధీనం చేసుకున్నట్లు విజిలెన్స్ ఎస్సై రంజిత్‌కుమార్ తెలిపారు. స్థానిక కృష్ణా ఫుడ్‌కోర్టు, రాఘవా రెస్టారెంట్‌లో దాడులు నిర్వహించి, గృహ అవసరాలకు వినియోగించే 15 గ్యాస్ సిలిండర్‌లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ సిలిండర్‌లను గ్యాస్ ఏజెన్సీలకు అప్పగించారు. రెస్టారెంట్‌ల యజమానులపై నిత్యావసర వస్తువుల చట్టం కింద కేసు నమోదు చేసేందుకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై ఎం.సాగర్‌బాబు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ దాడుల్లో స్థానిక డిప్యూటీ తహసీల్దార్ వైవీ లక్ష్మీకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక డ్రైవ్‌తో మంచినీళ్ల ట్యాంకుల శుభ్రం


వాటర్ ట్యాంకులు శుభ్రం చేస్తున్న పంచాయతీ సిబ్బంది

కామవరపుకోట : ప్రభుత్వ ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం డివిజనల్ పంచాయతీ అధికారి మహమ్మద్ రజవుల్లా జంగారెడ్డిగూడెం డివిజన్ కామవరపుకోట మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో సోమవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ప్రతి గ్రామంలో క్లోరినేషన్ చేసి మంచినీటి ట్యాంకులను శుభ్రపరిచినట్లు ఈవోపీఆర్‌డి జేడీ శ్రీనివాసరావు తెలిపారు. వీటితోపాటు డ్రెయిన్‌లు శుభ్రపరచటం, దోమల నివారణకు మలాథియాన్, ఎబైట్ ద్రావణాలను పిచికారి చేయటం, ప్రత్యేక పారిశుధ్య పనులు, మెడికల్ క్యాంపులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

పోలవరం రూరల్ : వర్షాకాలంలో తాగునీటి వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టామని పోలవరం పంచాయతీ కార్యదర్శి వై.కొండలరావు తెలిపారు. దీనిలో భాగంగా పంచాయతీ పరిధిలోని రక్షిత మంచినీటి పథకం ట్యాంకులన్నీ శుభ్రం చేశారు. బీసీ కాలనీ, రామయ్యపేట ప్రాంతాల్లో ట్యాంకులో పేరుకుపోయిన నాచు, చెత్తను తొలగించామని, బ్లీచింగ్‌తో శుభ్రం చేసి క్లోరినేషన్ చేసిన నీటిని ప్రజలకు అందిస్తున్నామన్నారు. అలాగే డ్రెయిన్‌లు శుభ్రం చేయడంతో పాటు బ్లీచింగ్ కూడా చల్లిస్తున్నామన్నారు.

జీఓ నెం 3 అమలు చేయాలని వినతి


జిల్లా జాయింట్ కలెక్టర్ బి లావణ్యకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

కుక్కునూరు : ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా జీవిస్తున్న గిరిజనేతరులకు ప్రభుత్వ ఉద్యోగాలలో అవకాశం కల్పించేలా జీఓ నెంబర్ 3ను అమలు చేయాలని కోరుతూ సోమవారం కుక్కునూరుకు చెందిన పలువురు నాయకులు జిల్లా జాయింట్ కలెక్టర్ బి లావణ్యవేణికి వినతి పత్రం అందజేశారు. వైఎస్సార్‌సీపీ యూత్ నాయకుడు రాయి రవి మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనేతర నిరుద్యోగులు ఉన్నత చదువులు చదువుకొని ఎటువంటి ఉద్యోగాలు రాక పట్టణాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి ఏజెన్సీ ప్రాంతంలో నెలకొందన్నారు. జీఓ నెంబర్ 3 ను అమలు చేసి ఏజెన్సీ ప్రాంతాలలో వలంటీర్, సచివాలయ ఉద్యోగాలలో గిరిజనేతరులకు కూడా అవకాశం కల్పించాలన్నారు. కుంజా నాగేశ్వరావు, చేబ్రోలు గీతావణి, పగిళ్ల అల్లేష్, రాయి సత్యనారాయణ పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యల తక్షణ పరిష్కారం


చింతలపూడి : ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఎలీజా


ద్వారకాతిరుమల : ధ్రువీకరణపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు


జంగారెడ్డిగూడెం రూరల్ : ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

చింతలపూడి : సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం దోహదపడుతుందని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. మండలంలోని వెంకటాపురం సచివాలయం వద్ద సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో 416 మందికి వివిధ ధ్రువీకరణ పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఎలీజా మాట్లాడుతూ పేదలకు నూరుశాతం ప్రభుత్వ పథకాలను అందించాలని ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని అధికారులు బాధ్యతగా చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాలను అందచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. సభలో మాజీ జెడ్పీటీసీ చేపూరి ఖాదర్‌బాబు గృహనిర్మాణాల్లో జరుగుతున్న అవకతవకలపై ఎమ్మెల్యే ఎలీజాకు ఫిర్యాదు చేశారు. తక్షణం నివేదిక తయారు చేసి తనకు అందచేయాలని గృహనిర్మాణ శాఖ ఏఈని ఎలీజా ఆదేశించారు. గడపగడపకు కార్యక్రమం పూర్తయ్యాక పంచాయతీకి రూ.20 లక్షలు మంజూరు చేస్తానని ఆనిధులతో గ్రామంలో డ్రెయిన్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. నామవరం, పట్టాయిగూడెం రహదారికి రెండు సార్లు టెండర్లు పిలిచినా ఎవరూ టెండర్ దాఖలు చేయలేదని తెలిపారు. వచ్చే రెండు నెలల్లో రహదారి నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అంతకు ముందు గ్రామంలో రోడ్డుకు ఇరుపక్కలా మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ చేపూరి సాయికుమారి, జెడ్పీటీసీ ఎం.నీరజా సుధాకర్, ఎంపీపీ డా.బి రాంబాబు నాయక్, మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, ఎంపీటీసీ వి.నాగేశ్వరరావు, తహసీల్దార్ కృష్ణజ్యోతి, వ్యవసాయశాఖ ఏడీ బి నాగకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష.. పేదలకు శ్రీరామరక్ష

ద్వారకాతిరుమల: అర్హత కలిగి సంక్షేమ పథకాలు అందని వారికి ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం శ్రీరామరక్ష అని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని తిరుమలంపాలెం సచివాలయం వద్ద సోమవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆయన రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, మండల మహిళా అధ్యక్షురాలు మల్లెపూడి నాగమణి, మండల సచివాలయాల కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ, బొందాడ వెంకన్నబాబు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ భాషా తదితరులతో కలసి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు, రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లి నిర్మల ప్రసాద్, ఎంపీటీసీ ఆకుర్తి సత్యన్నారాయణ, సొసైటీ ఛైర్‌పర్సన్‌లు భోగరాజు చిన్ని, గుర్రాల లక్ష్మణ్, శ్రీవారి దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యుడు మానుకొండ సుబ్బారావు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

జంగారెడ్డిగూడెం రూరల్ : మండలంలోని పుట్లగట్లగూడెం, పంగిడిగూడెం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చేతుల మీదుగా లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఎంపీపీ కొడమ జ్యోతి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను, జగనన్న సురక్ష కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు కోట వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు వామిశెట్టి హరిబాబు, సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థసారధి, ప్రత్యేకాధికారి రాము, వైఎస్సార్ సీపీ నాయకులు కొప్పుల రవిచంద్రారెడ్డి, గంజి వినోద్, బడే సత్యనారాయణ, వామిశెట్టి సత్యనారాయణ, పారేపల్లి కృష్ణ, పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : ఒకే రోజు 1702 ధ్రువీకరణ పత్రాలను జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పంపిణీ చేసి స్టేట్ రికార్డు సాధించినట్లు ఎంపీడీవో ఆర్.బేబీ శ్రీలక్ష్మి పేర్కొన్నారు. రాజవరం గ్రామంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, ఎంపీపీ గంజిమాల రామారావు, ఈవో సీహెచ్ సత్యనారాయణ, సర్పంచ్ ఏలేటి చిన్న తుక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోలవరం రూరల్ : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి అన్నారు. పోలవరం మండలం జ్నోళ్లగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ కోటం గంగాదేవి అధ్యక్షతన నిర్వహించారు. లబ్ధిదారులకు వివిధ సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కలుం హేమకుమారి, తహసీల్దార్ బి.సుమతి, ఎంపీడీవో జి.శ్రీను, వైస్ ఎంపీపీ మిడియం సింగరాజు, కోటం బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ద్వారా ఉచిత సేవలు

టి.నరసాపురం : జగన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలను ఉచితంగా అందిస్తున్నారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సామంతపూడి బాలసూర్యనారాయణ రాజు అన్నారు. టి.నరసాపురం సచివాలయం–2లో జగనన్న సురక్ష కార్యక్రమం సోమవారం నిర్వహించారు. టి.నరసాపురం పంచాయతీ పరిధిలో ఎర్రకాలువకు అవతలిపక్కన ఉన్న 4 గ్రామాలను కలిపి ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శ్రీనురాజు, దేవరపల్లి ముత్తయ్య, ఎంపీటీసీలు నార్లపాటి వెంకట్రావు, అర్జా బాలయ్య, మండల యూత్ అధ్యక్షులు కన్నం సర్వేశ్వరరావు, కటకం మల్లికార్జునరావు గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నల్లూరి శ్రీనివాస్, మల్లికార్జునరావు, అధికారులు పాల్గొన్నారు.

కోటనాగవరంలో జగనన్న సురక్ష

బుట్టాయగూడెం : మండలంలోని కోటనాగవరం సచివాలయం వద్ద సర్పంచ్ తెల్లం వెంకటలక్ష్మి అధ్యక్షతన సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సుమారు 715 సర్టిఫికెట్‌లను జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి, గగ్గులోతు మోహన్ రావు, స్పెషల్ ఆఫీసర్ రమాదేవి, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డిల చేతులమీదుగా పంపిణీ చేశారు.

సంక్షేమ పథకాలు నూరుశాతం అందించేందుకే..

కుక్కునూరు : ప్రభుత్వ సంక్షేమ పథకాలను నూరు శాతం అర్హులకు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ బి లావణ్యవేణి అన్నారు. సోమవారం మండలంలోని వేలేరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని అర్హులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. కార్యక్రమంలో కుక్కునూరు తహసీల్దార్ డీ ఎల్ ప్రమద్వర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉప్పలపాడులో జగనన్న సురక్ష


కామవరపుకోట : లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

కామవరపుకోట : మండలంలోని ఉప్పలపాడు గ్రామ సచివాలయ పరిధిలోని రామన్నపాలెం గ్రామంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, రామన్నపాలెం సర్పంచ్ రాయంకుల తులసి, ఉప్పలపాడు సర్పంచ్ ఉద్దండ ధనలక్ష్మి లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. 1142 మంది లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్లు ఎంపీడీవో కె.శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీవో ఎం.రాజు, ఈవోపీఆర్‌డీ జీడీ శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు రాయంకుల సత్యనారాయణ, ఉద్దండ శ్రీనివాసరావు, సాయిల స్వాతి, పండు జగదీష్, షేక్ మేరా సాహెబ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


కొయ్యలగూడెం : రాజవరంలో ధ్రువీకరణ పత్రాలు పొందిన లబ్ధిదారులు


పోలవరం రూరల్ : లబ్ధిదారులకు సర్టిఫికెట్‌లను అందజేస్తున్న ఎంపీపీ వెంకటరెడ్డి


టి.నరసాపురం : సర్టిఫికెట్‌లను అందజేస్తున్న జెడ్పీటీసీ సామంతపూడి


బుట్టాయగూడెం : కోటనాగవరంలో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అందుబాటులో మందులు

పోలవరం రూరల్ : పశువులకు వర్షాకాలంలో వచ్చే వ్యాధులను నివారించే కార్యక్రమంలో భాగంగా వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని పోలవరం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ షేక్ అహ్మద్ షరీఫ్ తెలిపారు. మండలంలోని అన్ని పశువైద్యశాలలో పశువులకు గొంతువాపు వ్యాధి నిరోధక టీకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ముందు జాగ్రత్త చర్యగా పశువులకు గొంతు వ్యాపు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని తెలిపారు.

కార్పెంటర్ వర్కర్ల యూనియన్ సమావేశం

కొయ్యలగూడెం : విశ్వకర్మ కార్పెంటర్ వర్కర్ల యూనియన్ సమావేశం సోమవారం జవ్వాది శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. కొయ్యలగూడెంలో నిర్వహించిన ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శుక్లబోయిన రాంబాబు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును కేంద్రం అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. కార్మికులను కరోనా సమయంలో ఆదుకోవటం పోయి ఉన్న కార్మిక సంక్షేమ పథకాలను నిలుపుదల చేశారన్నారు. 2018 నుంచి ఇప్పటివరకు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెళ్లి కానుక, సహజ మరణాలు, డెలివరీ కేసులు, పెండింగ్ క్లయిమ్‌లను వెంటనే సంక్షేమ బోర్డు నిధుల నుంచి భవన నిర్మాణ కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. యూనియన్ సెక్రటరీ గంగాధరుని బ్రహ్మాజీ, కోశాధికారి కోటిపల్లి వెంకటాచార్యులు, సింహాద్రి రాము, దార్ల రాంబాబు, కానుమూరి బ్రహ్మం, ఎలపర్తి సతీష్, గుండెపల్లి సత్యనారాయణ, మండ కుమార్, గుండేపల్లి ప్రసాద్, జవ్వాది గౌరీ శంకర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు


చింతలపూడి : ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే ఎలీజా


బుట్టాయగూడెం : సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

- చింతలపూడి మండలం సీతానగరంలో 'గడపగడపకు'లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎలీజా
- జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురంలో 'గడపగడపకు'లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలరాజు

చింతలపూడి : వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. మండలంలోని సీతానగరం గ్రామంలో ఎంపీటీసీ కలకొండ రామారావు ఆధ్వర్యంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఎలీజా ఇంటింటికీ వెళ్లి గత నాలుగేళ్లుగా సంక్షేమ పథకాల ద్వారా అందిన లబ్ధిని ప్రజలకు వివరించారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పలువురు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పక్కా డ్రెయిన్లు నిర్మించాలని, సీసీ రహదారులు నిర్మాంచాలని కోరారు. అక్కడే ఉన్న అధికారులకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఎలీజా ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్, సర్పంచ్ గాయం మల్లేశ్వరి, మండల పరిషత్ చీఫ్ విప్ కె.రామారావు, దన్నపనేని శ్యామ్ సుందర్‌రావు, కలకొండ చిన్నయ్యరావు, మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, చింతంపల్లి సర్పంచ్ తాండ్ర రామకృష్ణ, ఉర్లగూడెం సర్పంచ్ యువరాజు, యండపల్లి సర్పంచ్ యడ్ల మోహన్‌రావు, వైఎస్సార్ సీపీ నాయకులు కొప్పుల నాగేశ్వరరావు, మిరియాల దిలీప్, ఎస్ దుర్గారావు, జంగా చెన్నకేశవరెడ్డి, జగ్గవరపు శ్రీహరిరెడ్డి, కుప్పాల రామకష్ణ, తుల్లిమెల్లి కుటుంబరావు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

రాష్ట్రంలో జగన్‌ది ప్రజలు మెచ్చే పాలన : బాలరాజు

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి) : రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజలు మెచ్చే పాలన చేస్తోందని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి మండలం దర్భగూడెం సచివాలయం పరిధిలోని లక్ష్మీపురంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలరాజు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఆదేవిధంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా, పారదర్శకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు నిదర్శనం అన్నారు. పార్టీలకు, రాజకీయాలకు, ప్రాంతాలకు, కులాలకు, మతాలకు సంబంధం లేకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం జగన్ చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని తెలిపారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాల అమలులో మన రాష్ట్రానికి దేశంలోనే గుర్తింపు వచ్చిందన్నారు. వివిధ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని కూడా ఆర్థికంగా ఆదుకుంటున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లం వసంతరావు, సర్పంచ్ సున్న ఉషారాణి, ఉప సర్పంచ్ కేతిరెడ్డి రాఘవరెడ్డి, సొసైటీ అధ్యక్షులు కొల్లూరు రాంబాబు, బోదా శ్రీనివాసరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ వనమా రామకృష్ణ, పార్టీ నాయకులు గూడవల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సున్నం సురేష్, నాయకులు చందా ప్రసాద్, చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, పైడిమర్ల జగన్, కక్కిరాల చక్రి, రాము, బి.ప్రేమ్‌కుమార్, చినరాయుడు, రామకృష్ణ, పాండు, రాంపండు, బాషా, తహసీల్దార్ సుందర్ సింగ్, ఎస్సై చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వనదుర్గాదేవిగా నూకాలమ్మ


వనదుర్గాదేవి అలంకరణలో దర్శనమిస్తున్న నూకాలమ్మ తల్లి

జంగారెడ్డిగూడెం : ఆషాడ అమావాస్యను పురస్కరించుకుని పట్టణంలోని నూకాలమ్మ అమ్మవారిని సోమవారం వనదుర్గాదేవిగా అలంకరించి అర్చకులు మనోజ్ శర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. వేప, మామిడి, రావి, మర్రి, జువ్వి, మారేడు, తులసి, వట్టివేరు, మేడి, జమ్మి, పనస, నేరేడు తదితర విశేష పత్రుల మధ్య అలంకృతమైన అమ్మవారిని ఉదయం నుంచి భక్తులు పెద్దఎత్తున దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ(పండు), అధ్యాత్మికవేత్త కనుపర్తి లక్ష్మీ నరసింహ ధనకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విజయదుర్గమ్మకు పల్లకీసేవ

పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా శివపార్వతులకు పల్లకీ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. పురవీధులలో స్వామి, అమ్మవార్లను పల్లకీలో ఊరేగించారు. అర్చకులు సుదర్శనం వేణుగోపాలాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శాకాంబరీగా చింతాలమ్మ

కొయ్యలగూడెం : తూర్పు పేట శ్రీ చింతాలమ్మ అమ్మవారికి శాకాంబరి అలంకరణతో విశేష పూజలు నిర్వహించారు. పలువురు మహిళలు ఆలయంలోని మూర్తులను వివిధ పండ్లు, కూరగాయలు ఆకుకూరలతో అలంకరించారు. పులివాగు శివాలయంలో పురోహితులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి పూజలు నిర్వహించారు.

ఆదివాసీల సాగుభూములకు పట్టాలు ఇవ్వాలి

టి.నరసాపురం : ఆదివాసీల సాగుభూములకు పట్టాలు ఇవ్వాలివ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి, డిప్యూటీ తహశీల్దార్ ఉదయ్‌కు రైతు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ బండివారిగూడెం రెవెన్యూ పరిధిలో గల ఆరు గ్రామాల ఆదివాసీల సాగులో వున్న భూములను భూస్వాములు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించి ఆన్‌లైన్ చేయించుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తొట్టి నారాయణ, కొట్టం కాటయ్య, సూరి పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలి

కామవరపుకోట : వర్షాకాలం సమీపించడంతో ప్రజల ఆరోగ్య దృష్ట్యా గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి అన్నారు సోమవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ విజయలక్ష్మి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కొత్తూరు గ్రామంలో వీధుల్లోకి రేషన్ వ్యాను సరిగా రాకపోవడంతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని కామవరపుకోట సర్పంచ్ కరిపోతూ అనూష తహసీల్దార్ డీవీ సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లగా సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎంపీడీవో కె.శ్రీదేవి మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 13 గ్రామ సచివాలయాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 8,518 మంది లబ్ధిదారులకు వివిధ ధ్రువీకరణ పత్రాలను అందజేసినట్లు తెలిపారు.

సేవ చేసే అదృష్టం లభించింది


పెద్దేవం వెళ్లి పింఛన్ ఇస్తున్న దృశ్యం

నా పేరు ముంగర వెంకటరమణ, పోలవరం సచివాలయం-1 వలంటీర్‌గా పనిచేస్తున్నా. పింఛన్ లబ్ధిదారులు పింఛన్ ఇచ్చే సమయానికి గ్రామంలో లేకపోతే వారున్న ప్రాంతానికి వెళ్లి పింఛన్ అందజేస్తున్నా. యర్రమల్ల అమ్మాజీ అనే వృద్ధురాలు అనారోగ్యంతో ఉండి ఆమె కుమార్తె పెద్దేవంలో ఉంటే వారి ఇంటి వద్ద ఉంటోంది. అక్కడకు వెళ్లి పింఛన్ అందజేశా. కరోనా సమయంలో కూడా ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉండి సహకరించా. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేయడం వల్లే సేవ చేసే అదృష్టం మాకు లభించింది. మాపై పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు బాధాకరం

వలంటీర్ వ్యవస్థ ఇలానే కొనసాగాలి



నాకు క్రమం తప్పకుండా ప్రతినెలా 1వ తేదీనే పింఛన్ అందుతోంది. నేను ఇంటి వద్ద ఉన్నా లేకున్నా వలంటీర్ దోసూరి ఝాన్సీ వాకబు చేసి మరీ పింఛన్ అందిస్తోంది. గతంలో పింఛన్ పొందాలంటే చాలా ఇబ్బందులు పడేవాళ్లం. రోజుల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత వలంటీర్ వ్యవస్థ ద్వారా 1వ తేదీ పొద్దు పొడవక ముందే పింఛన్ అందిస్తున్నారు. వలంటీర్ వ్యవస్థ ఇలానే కొనసాగాలి. వలంటీర మా ఇంటి మనిషి అని గర్వంగా చెబుతున్నా.

– చలమాల వెంకటలక్ష్మి, 6వ వార్డు, జంగారెడ్డిగూడెం

నేడు జంగారెడ్డిగూడెంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

జంగారెడ్డిగూడెం : పట్టణంలో విద్యుత్ లైన్‌లపై చెట్ల కొమ్మలు తొలగించేందుకు మున్సిపాలిటీ పరిధిలో కొన్ని ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ పి.రాధాకృష్ణ తెలిపారు. స్థానిక పర్రెడ్డి సబ్ స్టేషన్ పరిధిలోని గల బాటగంగానమ్మ ఫీడర్‌పై ఉన్న అయ్యప్ప టౌన్‌షిప్, మారుతీ నగర్, బాట గంగానమ్మ లేఅవుట్ కాలనీ, పేరంపేట ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

ప్రభుత్వ బియ్యం కౌంటర్ ఏర్పాటు

చింతలపూడి : స్థానిక గురుభట్లగూడెం రోడ్డులో పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బియ్యం కౌంటర్‌ను సోమవారం తహసీల్దార్ కృష్ణజ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెట్లో లభించే బియ్యం తక్కువ ధరకు పౌరసరఫరాల కౌంటర్‌లో లభిస్తాయని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం

ద్వారకాతిరుమల : ఏలూరుకు చెందిన శ్రీవారి దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యురాలు నూకల అమ్మాజి చిన వెంకన్న నిత్యాన్నదాన పథకానికి సోమవారం రూ. 1,00,001 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులకు ఆలయ చైర్మన్ ఎస్వీ సుధాకరరావు, ఈఓ వేండ్ర త్రినాధరావు విరాళం బాండ్ పత్రాన్ని అందించి, అభినందించారు.

దళితులపై దాడులను వ్యతిరేకిస్తూ ఉద్యమించాలి

జంగారెడ్డిగూడెం : దళితులపై పెరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని న్యాయవాది యు ఏసుబాబు పిలుపునిచ్చారు. కారంచేడు, చుండూరు ఘటనలను నిరసిస్తూ ఇప్టూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక శ్రీనివాసపురం రోడ్డులో ఆదివానం సదస్సు నిర్వహించారు. యడ్లపల్లి బుజ్జియా అధ్యక్షతన జరిగిన ఈ సభలో కారంచేడు, చుండూరులలో అగ్రవర్ణ దురంహంకారుల చేతుల్లో మరణించిన వారికి జోహార్లు అర్పించారు. దళితులపై దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు కేవీ రమణ, చిడిపి బ్రహ్మయ్య, పత్తిపాటి ఏసు, తగరం రాజేష్, పింగిలి నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.